RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:8 SUNDAY ,MAY 10,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :8 ఆదివారం, మే 10, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

### హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, - మిగతా2లో

## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

## సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకు రావాలని నిర్ణయించు కున్నామని - మిగతా2లో




## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

### విజయ్ తీరు పై డిఎంకె ఆగ్రహం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటం పై డీఎంకే విమర్శలు గుప్పించింది. - మిగతా2లో

## నేడు ప్రధాని మోడీ రాక

### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట - మిగతా2లో



## వేముల సమక్షంలో

### బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఎర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు అంజయ్య, జిట్టావోయినా - మిగతా2లో

## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

### బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే - మిగతా2లో



## 11వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11న ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న- మిగతా2లో



## గంజాయి బ్యాచ్ పట్టివేత




## మాజీ ఐపిఎస్ భార్య కేసులు

## దర్యాప్తు ముమ్మరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. శుక్రవారం తెల్లవారు జామున నేపాలీ గ్యాంగ్ ఆమెను హత్య చేసి బంగారం, నగదుతో ఉడాయించింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న- మిగతా2లో



## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

### బండి భగీరథ్ కేసు నేపథ్యంలో సబిత వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం. - మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్ త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతి స్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు.అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయట పడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారం పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## నేడు ప్రధాని మోడీ రాక

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## వేముల సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా వాటిని సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం, రైతుబంధు, బోనస్ వంటి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, అందుకే తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజా పూర్ణనందం, ఎర్గట్ల సర్పంచ్ ఉపేందర్, మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, పార్టీ అధ్యక్షులు దేవుని నర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మా నర్సయ్య, ప్రభాకర్,కుశ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11న ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్య క్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి,పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళు ,, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియొ కాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఐపిఎస్ భార్య కేసులు దర్యాప్తు ముమ్మరం

-మొదటిపేజీ తరువాయి

తనూజను హత్య చేసి పారిపోయిన పని మనిషి కల్పన అండ్ గ్యాంగ్ కోసం 10 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇప్పటికే నేపాల్‌తో పాటు ముంబై, లక్నో, ఢిల్లీకి పోలీసు బృందాలు చేరుకున్నాయి. పని మనిషి కల్పన చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో లక్నోలో కల్పన పని చేసిన ఇంటికి వెళ్లి ఆమె గురించి యజమానులను ప్రశ్నించారు. అయితే, తమ ఇంట్లోనూ భారీగా బంగారం, వెండి, నగదు మాయమైనట్లు పోలీసులకు వారు తెలిపారు. కల్పనతో ఉన్న ఇద్దరు యువకుల గురించీ కూపీ లాగుతున్నారు. హత్య అనంతరం ముగ్గురు నిందితులు నాంపల్లిలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాజీ ఐపీఎస్ ఇల్లు, నాంపల్లి రైల్వేస్టేషన్ సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. శనివారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో తనూజ అంత్యక్రియలు జరిగాయి. మాజీ ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య మృతదేహానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సహా పలువురు ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు.

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

-మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్టానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతా పై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు.తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనులకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

## గంజాయి బ్యాచ్ పట్టివేత

-మొదటిపేజీ తరువాయి

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి నుండి 104.5 కేజీల గంజాయి, ఒక లారీ, రెండు సెల్ ఫోన్లను నల్లగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్‌కు భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం రావడంతో కేతేపల్లి ఎస్ఐ సతీష్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్‌తో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రీన్ కలర్ అశోక్ లేలాండ్ లారీని ఆపి తనిఖీ చేయబోతుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సోదాలు జరుపగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు. నిందితులను జమ్మూకాశ్మీర్‌కు చెందిన పరంవిర్ సింగ్ అలంబుగా, మహారాష్ట్రకు చెందిన షా ఆలం పర్వేష్ ఆలం అన్సారిగా గుర్తించినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నకిరేకల్ సీఐ హరిబాబు, కేతేపల్లి ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు, బి.వెంకట కృష్ణ, స్వామి, వెంకన్న, బాసిత్లను ఎస్పీ అభినందించారు. ఇదిలావుంటే నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుండి 300 గ్రాముల గంజాయి, రెండు బైక్‌లు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం హైదరాబాద్ రోడ్‌లోని హౌజింగ్ బోర్డు కాలనీ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమై వారిని చేదించి ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. ఃూష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరెగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లైయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె. కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే. కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

# మిత్రత్వం.. మరణానంతరం కూడా వీడని బంధం

**-రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి పదవ తరగతి స్నేహితుల ఆర్థిక భరోసా**

మంగపేట,మే 9 :(తెలంగాణ పత్రిక)

స్నేహం అంటే కేవలం కాలక్షేపం మాత్రమే కాదు.. కష్ట కాలంలో తోడుగా నిలిచే అండ అని మంగపేట మండలం పొదుమూరు గ్రామ యువకులు నిరూపించారు. చనిపోయిన తమ మిత్రుడి జ్ఞాపకార్థం, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. పొదుమూరు గ్రామానికి చెందిన బద్ది పాపారావు అనే యువకుడు ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాల్సిన వ్యక్తి దూరమవడంతో, అతని పదవ తరగతి స్నేహితులు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తమ మిత్రుడి కుమార్తె భవిష్యత్తుకు భరోసా ఉండాలనే ఉద్దేశంతో, స్నేహితులంతా కలిసి రూ.41,500 సేకరించారు. ఈ మొత్తాన్ని ఆ చిన్నారి పేరు మీద పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. నేడు ఆ పాస్‌బుక్‌ను మృతుడి భార్యకు అందజేసి, తాము ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మిత్రత్వం అంటే కష్టసుఖాల్లో తోడుండటమేనని చాటిచెప్పిన ఈ యువకుల సేవా భావాన్ని చూసి స్థానికులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేటి సమాజానికి ఇలాంటి మిత్ర బృందాలు



స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మృతుడి స్నేహితులు విభూది అమరలింగం, కంకటి శరత్, కోడం నరేష్, ఈసంపల్లి సురేందర్, చల్ల రాంకీ, సాయిని రాము, షేక్ అజ్మత్, సోడే భూపతి, బొమ్మనపోయిన శివకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి**
**-టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కల్పించిన సౌకర్యాలు, దిగుబడి వివరాలు, హమాలీల గురించి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే జాప్యం చేయకుండా తూకం వేయాలని, అందుకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించే అవకాశం ఉందని, జాప్యం చేయకుండా తరలించాలని, మిల్లుల్లో ధాన్యం బస్తాలు త్వరగా అన్ లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

# స్వీయ గణనకు ఆదివారం తుది గడువు






**-ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన**
**-మొదటి దశ జనగణనపై జిల్లా కేంద్రంలో అవగాహన వాక్**
**-జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జనగణనపై క్షేత్ర స్థాయి ప్రచారం, అవగాహన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కె వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందని పేర్కొన్నారు. మీ కుటుంబ వివరాలను స్వయంగా మీరే నమోదు చేసుకునే చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని, ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని, కేవలం ఐదు నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. స్వీయ గణన కోసం https://se.census.gov.in సైట్ లో మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. స్వీయగణన చేయడానికి రేపే (ఆదివారం) తుది గడువు అని, స్వీయ గణనలో పాల్గొని వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని వెల్లడించారు. వారికి ప్రత్యేక ఐడీ కార్డులు కూడా జారీ చేశామని, ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలని కోరారు.జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసా చారి, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లక్ష్మీరాజం, స్వప్న, తహసీల్దార్ జయంత్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఎస్ ఓ సంపత్, జనగణన సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**-ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి కే యశోద**




హవేలిఘన్‌పూర్ (మెదక్ జిల్లా తెలంగాణ పత్రిక) 09 మే

వికలాంగుల సమస్యలనురాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోనడము లెధని ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి కే యశోద అన్నారు. హవేలీ ఘనపూర్ మండలం సర్ధన గ్రామంలో వికలాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వికలాంగులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వికలాంగులకు అంత్యోదయరేషన్ కార్డులు లేక ఉపాధి హామీ పనిలో వాళ్లకు అనుకూలంగా ఉండే పనులు ఇవ్వలేకపోతున్నారు మరియు సకాలంలో పెన్షన్ అందక ప్రభుత్వ పథకాలకు నోచుకోలేకపోతున్నారు ఇంకా అనేక రకమైనటువంటి సమస్యలతో బాధపడుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు సాయిలు , యాదమ్మ, రాణి, దాసు, బాగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్ట్ కుంగిపోవడంతో ప్రమాద భయం

**-8వ వార్డులో స్థానికుల ఆందోళన**



జగిత్యాల ప్రతినిధి, మే 09, (తెలంగాణ పత్రిక )

జగిత్యాల పట్టణంలోని 8వ వార్డులో రోడ్డుపై ఉన్న కల్వర్ట్ కుంగిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ మార్గం గుండా స్కూల్ వాన్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సహా అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులను తీసుకెళ్లే స్కూల్ వాన్లు ఈ రహదారిపై ప్రయాణించడం వల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు.కల్వర్ట్ దెబ్బతినడంతో రోడ్డుపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత విషమించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ప్రమాదం సంభవించే ముందే మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే కల్వర్ట్ మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వెల్దుర్తి పీఎం శ్రీ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్

**-గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని**
**-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక):



విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో ప్రత్యేక వేసవి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య తెలిపారు. ఈ నెల 11 నుంచి 25వ తేదీ వరకు మొత్తం 15 రోజుల పాటు ఈ సమ్మర్ క్యాంప్ కొనసాగనున్నట్లు వెల్లడించారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఈ శిబిరాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇందులో వ్యక్తిత్వ వికాస తరగతులు, యోగా, ధ్యానం, సంగీత శిక్షణ, క్రీడలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రత్యేక నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ పాల్గొనవచ్చని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని, విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ఈ సమ్మర్ క్యాంప్‌కు పంపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు.

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

## కల్వకుర్తి డిపో నుండి  చంద్రాయన్ పల్లి గ్రామం మీదుగా చారకొండ మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం



**అమనగల్లు మే 9 తెలంగాణ పత్రిక చారకొండ**

నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని  చంద్రాయన్ పల్లి గ్రామ ప్రజలకు కల్వకుర్తి కి చారగొండ కి వెళ్లడానికి ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉండడంతో బస్సు సౌకర్యం సరిగా లేకపోవడంతో ఉన్న ఒక్క బస్సు ఎప్పుడు వస్తుందో ,ఎప్పుడు వెళ్తుందో, టైమింగ్ రాకుండా ఒక రోజు రావడం, ఇంకొకరోజు రాకపోవడం ఇలాంటి సమస్యలు  గ్రామం ప్రజలు పయనించడానికి ప్రయాణం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. గ్రామ సర్పంచ్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో శనివారం రోజున కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ నీ కలిసి కల్వకుర్తి నుండి వయ పోతేపల్లి,జేపల్లి,చంద్రాయన్ పల్లి వచ్చే బస్సు యధావిధిగా చారకొండ వరకు వచ్చే విధంగా పునరుదించాలని,కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని  కి వినతి పత్రం అందించారు. డిపో మేనేజర్  సుభాషిని దీనికి సానుకూలంగా స్పందించడం బస్సును పంపిస్తానని ఆమె అన్నారు అని  చంద్రాయన్ పల్లి గ్రామ సర్పంచ్ చిలికేశ్వర శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ ఎంపీపీ  బాధగోని సాంబయ్య గౌడ్, ప్రైవేటు ఉద్యోగస్తుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గా దీకొండ సంజీవకుమార్

**రెబ్బెన మండల ప్రతినిధి మే 9 తెలంగాణ పత్రిక**



మండలంలోని గోలేటి స్పోర్ట్స్  లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గా  దీకొండ సంజీవకుమార్ ను ప్రకటించినట్లు రీజియన్ ఛైర్పర్సన్ లయన బొమ్మ బాపు రెడ్డి  శనివారం రోజున ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సంజీవకుమార్ మాట్లాడుతూ నమ్మకంతో నాకు  ఈ బాధ్యత ను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమాజంలో  సేవలు అందించి , క్లబ్ కు మంచి పేరు తెచ్చుకుని బాధ్యత గా ఉంటానని అన్నారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపుపై కార్మికుల హర్షం




**ముధోల్: 09మే(తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో బీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనం పెంపుపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ముధోల్ శివాజీ బీడీ కంపెనీ యూనియన్ కార్మికులు సీట్లను పంచుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. హరిత మాట్లాడుతూ బీడీ పరిశ్రమలలో లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. బీడీ కార్మిక సంఘాలకు బీడీ యజమాన్యం తో జరిగిన చర్చల్లో కూలి రేట్లు పెంపుకు ఒప్పందం కుదిరిందని  తెలిపారు. ఈ నెల నుండి కొత్త వేతనాలు అమలు ఉంటాయని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతన జీవో, చట్టం, లేబర్ కోడ్ రద్దుకై ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు రవి, భోజన్న,నవీన్, నర్సప్ప, నాగమణి,లక్ష్మణ్, గంగాధర్, కిషన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు గుట్టకు పాదయాత్రగా హనుమాన్ మాలదారులు

**మంగపేట,మే 09(తెలంగాణ పత్రిక)**



మంగపేట మండలం కమలాపురం లోని హనుమాన్ మాలదారణ స్వీకరించిన ఏడుగురు భక్తులు మల్లూరు హేమచల లక్ష్మినర్సింహా స్వామి దర్శనం కోసం శనివారం పాదయాత్ర చేసుకొంటు సుమారు 15 కిలోమీటర్లు వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. గ్రామంలోని భక్త  హనుమాన్ ఆలయం నుండి  లింగంపల్లి శ్రీనివాస్ రావు ,కటికనేని ప్రఫుల్ రావు ఆధ్వర్యంలో  సుమారు ఏడుగురు మాలదారులు పాదయాత్రగా శనివారం బయలుదేరి వెళ్లి మొదట గుట్టమీద ఉన్న షికాంజనేయ దేవాలయం దర్శించుకొని ఆక్కడనుండి లక్ష్మి నర్సింహాస్వామి ని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమం లో స్వాములు యాస నాగేందర్, శ్రీరామ్ అశోక్, చందు,లక్ష్మణ్, ఆళ్ల సుధాకర్, గూడూరు రంజిత్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి







-రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా బైపాస్ రోడ్డు..
-12.1 కిలోమీటర్ల దూరంతో 82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం..
-అందరం కలిసి అభివృద్ధికి అడుగులు వేద్దాం..
-గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దపల్లి అభివృద్ధి..
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

**పెద్దపల్లి, ప్రతినిధి మే 9 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ. 82 కోట్లతో నూతనంగా నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పార్టీలకు అతీతంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకం అని పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి మంత్రుల సహకారంతో చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి లో ఎన్నడు లేని విధంగా బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబల్ లైన్ రోడ్ల నిర్మాణాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్లు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన్ని సులభతరం చేసే దిశగా డబల్ రోడ్డులు, దేవాలయాల అభివృద్ధి మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మరియు పెద్దపల్లి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అలాగే అమృత్ పథకం ద్వారా మంచి నీటి ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల అవసరాలను తీస్తున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు 12 కిలో మీటర్ల మేరకు డబల్ లైన్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు పనులు ప్రారంభించుకోవడం ఆనందదాయకం అని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరిస్తూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచు, గ్రామ పాలకవర్గం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు. డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలి





-రైస్ మిల్లుల్లో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలని ఆదేశం
-ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి
-వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి
-జిల్లాలోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి మే 09 ( తెలంగాణ పత్రిక )**

జిల్లాలో ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్, పెద్ద కాల్వల వద్ద ఉన్న రాధాకృష్ణ రైస్ మిల్, సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామ సాయి తేజ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్, కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్, మమతా రైస్ మిల్, సదాలక్ష్మి రైస్ మిల్, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అలాగే పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తున్న నేపథ్యంలో మిల్లుల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఏడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం చేస్తూ మనసున్న మహారాజు అనిపించుకుంటున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్





**ఆమనగల్లు మే 9 తెలంగాణ పత్రిక**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం హనుమాస్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన పోతుగంటి సావిత్రి జంగయ్య దంపతుల కూతురు మానస పెండ్లికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద ఆడబిడ్డ మానస దంపతులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించి పెళ్లికి ఒక పట్టుచీర 21000 రూపాయలను ఇవ్వడంజరిగింది. పోతుగంటి సావిత్రి జంగయ్య దంపతులకు ఏ సహాయ సహకారాలు కావాలన్నా చేయడానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పోతుగంటి సావిత్రి జంగయ్య దంపతుల కూతురు మానస పెళ్లికి  కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన పోతుగంటి సావిత్రి జంగయ్య దంపతులు మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఒక పెద్దన్నల సహాయం చేస్తున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఒక మనసున్న మహారాజు అని అలాగే కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్  గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీను నాయక్ వార్డు సభ్యులు దేవా నాయక్ ప్రశాంత్ పద్మరాజు గౌడ్ చాంది లక్ష్మణ్ నాయకులు కుమార్ గౌడ్ ప్రేమ్ రమేష్ శేఖర్ టిక్ లాల్ మహేష్ జంగయ్య మైసయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోమో రన్ విజయవంతం







-సిద్దిపేటలో ఘనంగా "సిద్దిపేట ప్రోమో రన్" నిర్వహణ
-ఆరోగ్య అవగాహన, ఫిట్‌నెస్ ప్రోత్సాహం లక్ష్యంగా కార్యక్రమం
-జెండా ఊపి ప్రోమో రన్ ప్రారంభించిన అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి
-విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్
-జూన్ 7న హైదరాబాద్‌లో జరిగే"అవంతిక తెలంగాణ రన్"

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ మరియు తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో సంయుక్తంగా "సిద్దిపేట ప్రోమో రన్"శనివారం విజయవంతంగా నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, యువతను ఫిట్‌నెస్ వైపు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ ప్రోమో రన్‌ను అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.

కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రన్నర్స్, యువత, విద్యార్థులు, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నగరంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ రన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

**-ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి : ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్**

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం, రన్నింగ్ వంటి శారీరక కార్యకలాపాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, సిద్దిపేట రన్నర్స్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటికార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జూన్ 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న"అవంతిక తెలంగాణ రన్" కార్యక్రమం కోసం రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో ప్రోమో రన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే సిద్దిపేటలో ప్రోమో రన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ఫిట్‌నెస్ సంస్కృతిని ప్రోత్సహించడం ఈ ప్రోమో రన్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోపలువురు అధికారులు, క్రీడాకారులు, సామాజిక సేవకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు బాపురెడ్డి, శ్రావణ్, నర్సింలు, రాజిరెడ్డి, అశోక్, హరి, రమేష్, రవి, సుజాత, కృష్ణ రెడ్డి, జీవన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు పక్షపాతి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి





-మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మే

చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్,వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ధాన్యం చివరి గింజలకు కొనాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఆలస్యం అవుతుందని, రైస్ మిల్లులో హమాలీల సమస్యను పరిష్కరించుకోవాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు తెలుపాలని అధికారుల పై ఆగ్రహించారు. రైతులు ధాన్యం తరలింపు పై రోడ్లపైకి వచ్చిన సంఘటన, ధర్నాలు చేసిన విధానం, రైతు పెట్రోల్ బాటిల్ తో రోడ్ల పైకి వచ్చారు ఇలాంటి సంఘటనకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యలపై తప్పకుండా గళం ఎత్తుతామన్నారు. ముఖ్యమంత్రి ,మంత్రులు 24 గంటలు రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు వివరించారు. తాను ప్రజలు, రైతులు ఎన్నుకుంటే వచ్చానని వారికోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలను స్పీడ్ అప్ చేయాలని అధికారులు ఆదేశించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తామని, హమాలీల సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. నాలుగైదు రోజుల్లో మరింత స్పీడ్ అప్ చేసి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌టీలైన్ల నిర్వహణ లోపమే ప్రమాదానికి కారణం : మారుపాక హరీష్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాద స్థలాన్ని రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ జనరల్ సెక్రెటరీ మారుపాక హరీష్ పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై విధులు నిర్వహిస్తున్న హెల్పర్ ధ్యాప లక్ష్మణ్‌కు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్, కార్యదర్శి, విద్యుత్ శాఖ అధికారులతో చర్చించిన అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పెరిగిన చెట్లు హెచ్‌టీ విద్యుత్ లైన్లను తాకడంతో ఎల్‌టీ లైన్లలో రివర్స్ కరెంట్ ప్రవహించి ప్రమాదం జరిగిందని తెలిపారు. ఇది సహజ ప్రమాదం కాదని, సంబంధిత శాఖల నిర్లక్ష్యం కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు హెచ్‌టీ, ఎల్‌టీ లైన్ల పరిసరాల్లో చెట్లు తొలగించడం, ట్రాన్స్‌ఫార్మర్ల భద్రతా తనిఖీలు నిర్వహించడం, లైన్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.



హెల్పర్లు, లైన్‌మెన్‌ల భద్రత కోసం గ్రామపంచాయతీలు, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలని కోరుతూ, నిర్లక్ష్యం ప్రాణాంతక ఘటనలకు దారితీస్తుందని హెచ్చరించారు.

## పది తరగతి విద్యార్థులకు సన్మానం



ముధోల్:09మే(తెలంగాణ పత్రిక)

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యం సన్మానించి,మెమెంటో లను అందజేశారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో చోర్మారే సాహితి 540, సంగోల్ల స్నేహ 519, ఎ.స్నేహ 508, బోయిడి నాగేశ్వరీ 504. జంబుల జ్యోతి 504, మణితేజ 500 తోపాటు పలువురు విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించారు.ఈ సందర్భంగా విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. పట్టుదలతో కష్టపడి చదివితే ఉత్తమమైన మార్కులను పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమితి అ ధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే,ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, కార్యదర్శి ధర్మ పురి సుదర్శన్, కోశాధికారి వరగంటి ప్రకాష్,పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, ఉపాధ్య క్షులు రోళ్ళ రమేష్,కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, కోశాధికారి కోలేకర్ శంకర్,కోరి పోతన్నతోపాటు ఆచార్యులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణన-2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మే



జనగణన-2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణన పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశఅభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు.మే10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.మే 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ అని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం లో కూడా జనగణన ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన వోడితల ప్రణవ్ బాబు

వీణవంక ప్రతినిధి, మే 9 ( తెలంగాణ పత్రిక).



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు శనివారం వీణవంక మండలానికి చెందిన పలు గ్రామాలలో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వల్బపూర్ గ్రామానికి చెందిన అబ్బరవేన ఓదెల కుమారుడీ వివాహం తాజ్ గార్డెన్ అబాది జమ్మికుంట నందు జరుగగా, కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి చంటి రెడ్డి కుమారుడి వివాహ రెసెప్షన్ పాల్గొని,అనంతరం బేతిగల్ గ్రామంలో భోగం వెంకటస్వామి కుమారుడు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు వారి వెంట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు వావినీల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,సర్పంచ్ అందె శ్రీమతి - కుమార్, ఉపసర్పంచ్ లు మడ్డి మహేష్,డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, మసాడి చొక్కా రావు, మేకల ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సర్పంచ్, ఉపసర్పంచ్ ఆర్థిక సాయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా విలాసాగర్ గ్రామానికి చెందిన సాగరం గౌరయ్య కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు ఆధ్వర్యంలో ?10 వేల నగదు సహాయం, 25 కిలోల బియ్యం, పట్టువస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ కళ్ళేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు? : ముకేశ్ ఖన్నా



జగిత్యాల ప్రతినిధి మే 09, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల: రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసే మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ ముకేశ్ ఖన్నా ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానాలు, జిపిఆర్ఎస్ సాంకేతిక సమస్యల కారణంగా ధాన్యం కొనుగోళ్లు 15 రోజుల ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శించారు.మొక్కజొన్న, జొన్న పంటలను పిఎస్ఎస్ పరిధిలోకి తీసుకుని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్రాన్ని కోరినా స్పందన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి వదిలేస్తోందని, ఉత్పత్తిలో 25 శాతం మాత్రమే కొనుగోలు చేసే నిబంధన రైతులకు నష్టమని అన్నారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన విధంగానే మొక్కజొన్నలను కూడా కేంద్రం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మొక్కజొన్నలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్ సుందరయ్య నగర్ చౌరస్తాలో ఈరోజు సాయంత్రం ఆరు గంటలకు ఐఐహెచ్‌టీలో టెక్స్టైల్ కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్గం లక్ష్మణ్, వడ్డేపల్లి సత్తయ్య, తేలపోశెట్టి, కూరపాటి పరుశరాములు, శీల లక్ష్మణ్, సామల ఆంజనేయులు, ఎండీ సలీం, మెరుగు శ్రీనివాస్, దొంతల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ చేనేత కార్మికుల పిల్లలు టెక్స్టైల్ కోర్సులు చదవడానికి ముందుకు రావాలని కోరారు. చేనేత వారసత్వ సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,500, కేంద్ర ప్రభుత్వం రూ.5,000 స్టైఫండ్ అందిస్తూ ఈ కోర్సులను ప్రోత్సహిస్తోందన్నారు.ఈ టెక్స్టైల్ కోర్సులు అభ్యసించిన వారికి దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులకు అదనపు నైపుణ్యాలు కూడా అభివృద్ధి అవుతాయని చెప్పారు. ఇంటర్మీడియట్, డిగ్రీలో ఫెయిల్ అయినవారు కూడా ఈ కోర్సులకు అర్హులేనని తెలిపారు. ఇప్పటివరకు కేవలం 14 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు వెల్లడించారు.విద్యార్థులను వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దే ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం టెక్స్టైల్ రంగంలో ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక జాబ్ మేళాలు కూడా నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు.వివరాల కోసం రైతుల-నేతన్నల మనోధైర్య హెల్ప్‌లైన్ : 9948394061 ను సంప్రదించాలని సూచించారు.

# జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి






-లాడ్జిల యజమానులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 9

జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో,నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు. లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు ప్రతి అతిథి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ డ డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. లాడ్జీలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా,ఫోన్ నంబర్,వచ్చిన సమయం వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు. రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత పంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా (పామ్- సి) రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము,గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. ఎంట్రన్స్, రిసెప్షన్ కారిడార్, బయటవైపు రోడ్డు కనిపించే విధంగా, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి. అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా, లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓనంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి.అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి. రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి.ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి. సిబ్బంది యొక్క వివరములు, వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే,వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి.వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే,చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుంది.

# గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఈసం హరి కృష్ణ

గంగారం మండల ప్రతినిధి మే 09. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, ములుగు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలానికి నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎన్నుకోవడం యువతకు గొప్ప అవకాశంగా నిలిచింది. ఇందులో భాగంగా గంగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యువ నాయకుడు ఈసం హరికృష్ణ నియమితులవడం ఆనందకర విషయం. తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించడం ఆయనపై పార్టీ నాయకత్వానికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోంది. చిన్న వయస్సు నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకొని పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన ఈసం హరికృష్ణ కు ఈ బాధ్యత రావడం యువతకు స్ఫూర్తిదాయకం. ప్రజల మధ్య ఉంటూ, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సేవా భావంతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ పదవి రావడం ఆయన కృషికి వచ్చిన గౌరవంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య , ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి లు పాల్గొని ఈసం హరికృష్ణ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



నాయకులందరూ కలిసి యువత కాంగ్రెస్ పార్టీకి బలంగా నిలవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు.

# రేపటి నుండి డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- ఎడ్యుకేషన్ వీక్ సెలబ్రేషన్స్ కార్యక్రమాలలో భాగంగా 2026 మే 11వ తేదీ నుండి మే 17వ తేదీ వరకు వారం రోజులపాటు వివిధ విద్యా, సాంస్కృతిక మరియు విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి తెలిపారు విద్యార్థుల్లో నాణ్యమైన విద్య, వ్యక్తిత్వ వికాసం, సాంకేతిక అవగాహన, సామాజిక బాధ్యత సృజనాత్మకతను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు మే 11న ప్రారంభోత్సవ కార్యక్రమం, బ్రోచర్ ఆవిష్కరణ, అవగాహన ఒప్పందాల కుదుర్చడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మే 12న పీజీ కోచింగ్ సెషన్లు, యోగా మరియు ధ్యాన కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మే 13న అకాడమిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు,కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమాలు మే 14న పేరెంట్-టీచర్ సమావేశం, క్యాంపస్ సందర్శన, పూర్వ విద్యార్థుల సమావేశం మే 15న లైబ్రరీ డే వేడుకలు, పుస్తక ప్రదర్శన, పుస్తక దాన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించనున్నారు మే 16న కృత్రిమ మేధస్సు అవగాహన సదస్సులు, ఆవిష్కరణ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు మే 17న సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు సభతో ఎడ్యుకేషన్ వీక్ వేడుకలు ముగుస్తాయి ఈ కార్యక్రమాలు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.



అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం

పాపన్నపేట, ప్రతినిధి మే09:(తెలంగాణ పత్రిక)

నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే భారీ బహిరంగ సభకు తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ గారు విచ్చేస్తున్న సందర్భంలో వారి సందేశాన్ని వినడానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా కార్యకర్తలు తరలి వస్తున్నారని, అందులో భాగంగా పాపన్నపేట మండలంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో చిత్రియాల ఎక్స్ రోడ్ లో ఈరోజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ బహిరంగ సభకు మండలం నుంచి మహిళలు పెద్దలు యువకులు మోడీ అభిమానులు బిజెపి ఫాలోవర్స్ పార్టీలతో నిమిత్తం లేకుండా అందరూ రావాలని మోడీ గారి సందేశాన్ని వినాలని సభను విజయవంతం చేయాల్సిందిగా పార్టీ మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మధ్యాహ్నం 12 గంటలకు మండలంలోని అన్ని గ్రామాల నుండి బస్సులు బయలుదేరుతాయని సాయంత్రం 04 గంటలకు మోడీ గారి సందేశం ప్రసంగిస్తారు. సకాలంలో ప్రతి ఒక్కరూ ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగభూషణం ఉపాధ్యక్షులు



మల్లేశం కార్యదర్శులు చక్రపాణి గూడెం మల్లేశం సంతోష్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్ బీజేవైఎం అధ్యక్షులు జగదీష్ కోశాధికారి చంద్రయ్య బూత్ అధ్యక్షులు మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ మాతృదినోత్సవం అమ్మను ఎప్పుడూ గౌరవిద్దాం

-లెక్చరర్ ఉమాశేశారావు వైద్య

కామారెడ్డి,మే9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాతృ దినోత్సవం బ్రహ్మ సృష్టి చేస్తే తల్లిపున ర్ సృష్టి చేస్తుంది అన్నిబం ధాలలో కెల్లామాతృబద్ధం అత్యంత పవిత్రమైనది. తల్లి తనపిల్లలకోసంనిరం తరం ప్రేమత్యాగం, కరుణా లను చూపిస్తుంది.తల్లి ప్రేమకు గౌరవంగా ప్రతి సంవత్సరంలో మే నెలలో రెండవ ఆదివారం మాతృ దినోత్సవం జరుపుకుంటారు మాతృ దినోత్సవాన్ని మొదట అమెరికాలో ఆ చరించడం ప్రారంభింది. అన్న జార్విస్ అనే మహి ళతనతల్లినిస్మరించుకుంటూ ఈరోజును జరుపుకో వాలని సంకల్పించింది.ఆ మె ప్రయత్నాలఫలితంగా 1914 నుంచి మాతృ దినో త్సవం ప్రారంభమైంది. ఇదిక్రమంగాప్రాచుర్యంలోకివచ్చింది.తల్లిప్రాధాన్యం ఎనలేనిది మొదటి గురు వు మాటలు నేర్పే గురు వు కూడా ఆమె, పిల్లల ఎదుగుదలలో సంస్కారాల లోతల్లిపాత్ర అమోఘం. కష్టసుఖాలలో తన పిల్ల లతో పాటు ఉండే ఏకైక వ్యక్తి తల్లి ఆమె ప్రేమకు ఎలాంట ప్రతిఫలం ఇవ్వలేము. సమాజ నిర్మాణంలో తల్లి కీలకపాత్ర పోషిస్తుంది మంచి పౌరులను తయారు చేయడంలో తల్లి పాత్ర అత్యంత ముఖ్యమైనది తల్లి లేకుండా కుటుంబం సమాజం దేశ అభివృద్ధి చెందడం అసాధ్యం సృష్టిలో ఏ మతమైనా అమ్మకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది భారతీయ సంస్కృతి మాతృదేవోభవతో మొదటి స్థానాన్ని ఇచ్చింది తల్లులను ఒక్కరోజు గౌరవించడం కాదు నిత్యం గౌరవించాలి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తాను ఉపవాసం ఉండి కూడా పిల్లలను పోషిస్తుంది జంతువులు పక్షులు కూడా తమ పిల్లలను పోషిస్తాయి మారుతున్న ఆధునికత పేరుతో చాలామంది పిల్లలు పెళ్లిళ్ల తర్వాత తల్లులను దూరంగా పెడుతున్నారు తల్లి భూతంగా పెళ్ళాం బెల్లంగా మారుతుంది సమాజంలోని విపరీత పోకడలు తల్లి ప్రేమను కూడా ప్రశ్నిస్తున్నాయి చాలామంది అక్రమ సంబంధం పేరుతో పిల్లలు అడ్డం వస్తున్నారు అని నిర్దాక్షిణ్యంగా పిల్లలను చంపేస్తున్నారు ఆడపిల్లలుపుడుతున్నారని నేపంతో బ్రూన హత్య లకు తల్లి స్థానంలో ఉన్న వారుపాల్పడుతున్నారు మానసిక దౌర్బల్యంతో తమ పిల్లలను తామే చంపుకుంటున్నారు. ఇది నిజమైన మాతృత్వానికి చెడ్డ పేరు తెస్తుంది అమ్మ లేని జీవితం శూన్యం రాష్ట్రపతి కైనా ఒక కూలికైన అమ్మ అమ్మే మాతృ దినో త్సవ నాడు కాదు అమ్మ ను ప్రేమించు అన్నాడు సృష్టి విలయం లోకి నెట్టి వేయబడు తుంది. కోట్ల సంపాదన ఉన్న మాతృ త్వం లేని స్త్రీ జీవి తం



పరిపూర్ణంకాదు. అందు కే ఇటలీ నియంత పురుషు నికి యుద్ధం ఎంతముఖ్య మో స్త్రీకి మాత్రం అంత ముఖ్యమనిపేర్కొన్నాడు. మన దేశంలో శివాజీ సా మ్రాజ్య స్థాప నకు తల్లి జిజియాబాయి కారణం. ప్రపచం లో విజేతల వెనుక దాగి ఉంది తల్లులే, అం దుకే అ మ్మ లేని జీవితం శూన్యంఅమ్మేదైవం. మలమూత్రల ను శుద్ధిచేసి, బిడ్డల. కడుపును చూసేది తల్లి.ఒక్కరోజు కాదు ఆమె చివరి క్షణం వరకు ప్రేమిద్దాం. మనకురెక్కలు వచ్చి అమ్మ రెక్కలు ఉడి గిన నాడు చేసే సేవేఅమ్మ పై చూపే నిజమైన ప్రేమ.

# మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





-నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలుపకూడదు

మిర్యాలగూడ ప్రతినిధి//మే 9:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ ప్రజల దశాబ్దాల ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సాగర్ రోడ్డుపై నూతనంగా నిర్మిస్తున్న డివైడర్ల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా స్థానిక వన్ టౌన్, టూ టౌన్ సీఐలు, ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి ఆయన రహదారి పరిస్థితులను పర్యవేక్షించారు. గత నాలుగు రోజులుగా మారుతున్న ట్రాఫిక్ సమస్యలకు కొత్త డివైడర్ల వల్ల కలుగుతున్న మార్పులను అధికారులతో కలిసి విశ్లేషించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడారు. మిర్యాలగూడకు అవసరమైన అదనపు పోలీస్ సిబ్బందిని వెంటనే కేటాయించాలని ఆయన కోరారు. కేవలం జరిమానాలు విధించడం కాకుండా, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కొత్తగా మారుతున్న నిబంధనల వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులకు నిర్దేశిత పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే, ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలి కోరారు. పర్యవేక్షణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ప్రజల క్షేమమే మా మొదటి ప్రాధాన్యత.ట్రాఫిక్ రద్దీని తగ్గించి సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు కూడా నిబంధనలను పాటించి అధికారులకు సహకరించాలి అని కోరారు. నేషనల్ హైవే నిబంధనలు,?పట్టణ మాస్టర్ ప్లాన్లో భాగంగా చేపడుతున్న ఈ చర్యలు భవిష్యత్తులో మిర్యాలగూడ రూపురేఖలను మారుస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు..

# శనివార శ్రవణా నక్షత్ర యుక్త సప్తమి వేళ వీణవంక వెంకన్నకు ప్రత్యేక పూజలు

-హనుమాన్ ఆలయంలో వైభవంగా సాగిన చందన అభిషేకం...

-108 ప్రదక్షిణాలు చేసిన హనుమాన్ స్వాములు..

వీణవంక ప్రతినిధి, మే 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక కేంద్రంలోని వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, అతి పురాతన పేరుగాంచి, వెయ్యండ్ల చరిత్ర గలిగిన శ్రీ అలివేణి మంగ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రవణా నక్షత్రం కలిసి వచ్చిన వేళ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి శనివారం ఉదయం 6 గంటలకు విష్ణు సహస్రనామ పఠనం, గోవింద నామాలు,లలితా సహస్రనామలు , గణపతి స్తోత్రం, నవగ్రహ స్తోత్రం లాంటి పారాయణాలు చేస్తూ, సాయంత్రం సమయంలో భజన మండలి ఆధ్వర్యంలో గోవిందుని సన్నిధానంలో ఏడుకొండలవాడిని స్మరిస్తూ భక్తి గీతాలు ఆలపించడం జరుగుతుంది. ఈ శనివారం, శ్రవణా నక్షత్రం, సప్తమి తిది కలిసొచ్చి రావడం చాలా శు భదాయకమని, శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం కావడం భక్తులకు ఆనందాన్ని కలిగించింది. శనివారం ఉదయం భక్త ప్రవచనాలు ఆలపిస్తూ, గోవిందునిస్మరిస్తూ, విష్ణు సహస్రనామలు , గోవింద నామాలు, లలితా సహస్రనామాలు, గణపతి స్తోత్రం, నవగ్రహ సోత్రం పాటిస్తూ, శ్రీ అలివేలు మంగ సహిత, పద్మావతి వెంకటేశ్వర స్వామికి అభిషేక, అర్చనలు జరుపుతూ, కర్పూర హారతులు అందిస్తూ, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తూ, భక్తులు శ్రీవారిని దర్శించుకుని, తమ మొక్కలను చెల్లించుకున్నారు. అలాగే పక్కనే ఉన్న హనుమాన్ ఆలయంలో హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి, హనుమాన్ గుడి చుట్టూ శ్రీరామనమాన్ని జపిస్తూ 108 ప్రదక్షిణలు చేస్తూ,చందన అభిషేకాలు చేస్తూ, తమలపాకులు, జిల్లేడు పూలదండ స్వామివారికి సమర్పిస్తూ,గురు స్వాములు గ్రామ ఉపసర్పంచ్ తాళ్లపెల్లి మహేందర్, వార్డు సభ్యులు మోటం రాజు, వేణు రవీందర్ లు, 50 మంది హనుమాన్ స్వాములు అందరూ హనుమాన్ స్మరిస్తూ, శ్రీరామ, హనుమాన్ భజన కీర్తనలతో హోరెత్తించారు.శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలలో ఆలయ



అర్చకులు సతీష్ కుమార ఆచార్య, భక్తులు కంభంపాటి రమేష్, కంభంపాటి శ్రీనివాస్, అల్లంకి రమేష్, కంభంపాటి విశ్వంభర్, అయిత రాంబాబు, దూలం రాజమల్లు, మహిళా భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుంధి

-చెరువులను పరిరక్షించుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 మే

చెరువులను పరిరక్షించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు.శనివారం మెదక్ మండలంలోని కోముటూరు చెరువు కట్టపై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కార్యక్రమం ద్వారా చెరువుల పరిరక్షణ, పూడిక తీత, ముల్లా చెట్ల పొదల తొలగింపు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుందని, చెరువు ద్వారా పంటలు పండి గ్రామాలు ఆభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ. చెరువులను కాపాడుకొని పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు అన్నారు.



చెరువులను అక్రమాల నుండి, కాలుష్యం నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నరేందర్ గౌడ్

పాపన్నపేట, ప్రతినిధి మే09:(తెలంగాణ పత్రిక):



అందరి సహాయ సహకారాలతో పార్టీ అభివృద్ధి చేస్తానని,నాయకుడిగా కాదు సేవకుడిలా కృషి చేస్తానని పాపన్నపేట మండల పార్టీ నూతన అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ అన్నారు.శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలను అప్పగించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కలసి కట్టుగా కృషి చేసేందుకు ప్రతి గ్రామా కార్యకర్తలను కలిసి గ్రామ సమస్యలను ఎమ్మెల్యే రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు లేని మండలం గా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలందరి సహాయ సహకారాలతో పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//మే 9:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన శుభకార్యాల్లో పాల్గొని, నూతన వధూవరులను అక్షంతలు వేసి వారు ఆశీర్వదించారు. నూతన జంటలు తమ వైవాహిక జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులతో కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో విద్యుత్ షాక్ తో మహిళ మృతి

కామారెడ్డి, మే 09, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో విద్యుత్ షాక్తో మహిళ మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన బండి రేణుక గిర్ని దుకాణాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. రేణుక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర వుతుండగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గవర్నర్ వ్యవహార శైలిపై వీరబాబు నిరసన

-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : పసుపులేటి వీరబాబు



కొత్తగూడెం ఆర్ సి మే 08(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయ కూడలిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఇచ్చిన ప్రజాస్వామ్య తీర్పును అక్కడి గవర్నర్ తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విజయ్కు మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గవర్నర్ను ప్రభావితం చేసి విజయ్ ముఖ్యమంత్రికాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో ఖూనీ చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన విజయ్కు కాంగ్రెస్ పార్టీ అండగా నిలవడం, వామపక్ష పార్టీలు కూడా మద్దతు తెలపడం సంతోషకరమని పేర్కొన్నారు. మిత్రపక్షాల ఐక్యతను దెబ్బతీయడానికి గవర్నర్ చేస్తున్న కుట్రలను వెంటనే విరమించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ యువత బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ మోడల్ పాఠశాలలో ఉచిత వేసవి శిబిరం




నంగునూరు, మే 9(తెలంగాణ పత్రిక):

పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అక్కెనపల్లి ఆధ్వర్యంలో విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక ఉచిత వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు మంద జానయ్య తెలిపారు. ఈ శిబిరం ఈ నెల 11వ తేదీ నుండి నుండి 25 వ తేదీ వరకు మొత్తం 15 రోజులు నిర్వహిస్తామని తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అక్కెనపల్లిలో జరిగే ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో కంప్యూటర్ బేసిక్స్, స్టిచ్చింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలు, మాక్ పార్లమెంట్ మొదలైన వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి శిబిరంలో చేర్పించి వారి ప్రతిభను వెలికి తీయాలని కోరారు. పూర్తి వివరాలకు 9553187848 నంబరును సంప్రదించాలని.

## జనగణనలో బీసీ కులగణన చేయాలని వి హనుమంతరావు ఆమరణ నిరాహార దీక్ష

-దీక్ష చేస్తున్న ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు కి సంఘీభావం ప్రకటించిన... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్




మిర్యాలగూడ ప్రతినిధి//మే 9:(తెలంగాణ పత్రిక):-

జనగణనలో బీసీలను కూడా లెక్కించాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని అంబర్పేటలోనీ తన నివాసంలో పిసిసి మాజీ అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు చేస్తున్నటువంటి ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైగా ఉన్నటువంటి బీసీల న్యాయమైన డిమాండ్లను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసొప్పడం లేదని రాత్రికి రాత్రి ఆగమేఘాల మీద అగ్రకులాలకు రిజర్వేషన్ల పేరుతో 10శాతం రిజర్వేషన్లు తెచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు. ఒక బిసి ప్రధాని అయి ఉండి బీసీలకు న్యాయం చేయకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంటి మహేష్ ఉన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్న ట్రాన్స్కో ఏఈ పూర్ణ చందర్‌కు అభినందనలు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మల్లారం ట్రాన్స్కో సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతుల పూర్ణ చందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా అందుకున్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన పూర్ణ చందర్ గారు గేట్ ర్యాంక్ ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశం పొంది 2016లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అనంతరం 2020లో ట్రాన్స్కో విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించారు.ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగ ప్రొఫెసర్ ఈ. విద్యాసాగర్ పర్యవేక్షణలో "అన్ ఇన్నోవేటివ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ట్రాన్స్‌మిషన్ ప్లానింగ్ విత్ ఇంటిగ్రేటెడ్ కాంటింజెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ ఎకనామిక్ ఆప్టిమైజేషన్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. మే 2న తన పీహెచ్‌డీ థీసిస్‌ను యూనివర్సిటీకి సమర్పించారు.పీహెచ్‌డీ పట్టా అందుకున్న సందర్భంగా మల్లారం సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్కో, ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు మరియు మిత్రులు ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

పాపన్నపేట, ప్రతినిధి మే 09:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి డూప్లికేట్ రైతు బిడ్డ

-మూసీ, ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ప్రేమ.... రైతుల మీద లేదు..అందుకే రైతులను గోస పెడుతుండు!?

-నెలల తరబడి వడ్లు కొనక రైతులు చనిపోతున్నా ముఖ్యమంత్రికి సోయి లేదు.

-చిన్నకోడూరు సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు.

-తక్షణమే సన్ ఫ్లవర్, మక్కలు, జొన్నలు, శనగలు యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్..!

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక):

సీఎం రేవంత్ రెడ్డి డూప్లికేట్ రైతు బిడ్డ.. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ప్రేమ.... రైతుల మీద లేదని, అందుకే రైతులను గోస పెడుతుండని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల కేంద్రంలోని పీఏసీఎస్ లో కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో 40 రోజులుగా నిరీక్షిస్తున్న రైతుల బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తరుగు, నిబంధనల పేరుతో రైతులను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను గాలికి వదిలేసి నిర్లక్ష్యం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లపై ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని... ఆనాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరి కోతలు షురూ కానున్న సమయంలో మంత్రులు, అధికారులతో మీటింగ్ పెట్టి సంచులు, లారీలు, పైసలు అన్నీ సిద్ధం చేసి రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని చెప్పారు. నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలన్నర రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నా ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు కనీస పట్టింపు లేదన్నారు. ఏ ఒక్క మంత్రి అయినా వడ్లు, మక్కలు, శనగలు, సన్ ఫ్లవర్ కొనుగోళ్లపై ఒక్కసారైనా రివ్యూ చేశారా? అని ప్రశ్నించారు. రైతులను ఆదుకోని ప్రభుత్వం అసలు ప్రభుత్వమే కాదని... కాంగ్రెస్ పాలనలో రైతులు ఎరువులు, విత్తనాలు, కరెంటు, రైతుబంధు, సాగునీరు.. ఇలా అన్నింటికీ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి పండించిన పంట అమ్ముకోవడానికి కూడా నెలల తరబడి కల్లాల్లోనే పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. చిన్నకోడూరు ప్రాంతంలో ఎకరాకు 9-10 క్వింటాళ్ల సన్ ఫ్లవర్ పండుతుంటే, కేవలం ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే కొంటామని నిబంధన పెట్టి... తీరా చూస్తే ఆరున్నర క్వింటాళ్ళు కూడా కొనడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ కోటా అయిపోయింది అంటున్నారు... కేంద్రం అయితే ఏంటి? రాష్ట్రం అయితే ఏంటి? రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదా? అని ప్రశ్నించారు. పొద్దున లేస్తే రేవంత్ రెడ్డి పంటల మార్పిడి చేయండి, వరి తగ్గించండి అంటు... మరి రైతులు సన్ ఫ్లవర్, మక్కలు, శనగలు, జొన్నలు వేస్తే ఎందుకు కొనడం లేదు? నువ్వే మార్పిడి చేయమంటావు, మళ్లీ నువ్వే పంట కొనవు.. ఇదేం ద్వంద్వ విధానం అని ఆగ్రహం వ్యక్తంచేశారు.




మొక్కజొన్న పంటను కేసీఆర్ ప్రతి ఏటా కొన్నారని... ఈ ప్రభుత్వం వచ్చాక మొక్కజొన్నలు కొనడం లేదు, సన్ ఫ్లవర్ పూర్తిగా ఆపేశారన్నారు. మొక్క జొన్నలకు 26 క్వింటాళ్ల సీలింగ్ పెట్టి, ఆ మేరకైనా కొంటున్నారా అంటే అదీ లేదు... సంచులు లేవు మీరే తెచ్చుకోండి అని రైతులను వేధిస్తూ కాలయాపన చేయడం సరికాదని అన్నారు. రైతులకు సంచులు సరఫరా చేసే తెలివి లేదు గానీ, 69 సార్లు ఢిల్లీ పోయి మూటలు మోయడానికి మాత్రం రేవంత్ రెడ్డికి టైమ్ ఉంటుందని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి పోయినన్ని సార్లు కనీసం ఒక్కసారి ఏ ఊర్లోనైనా వడ్ల కుప్ప కాడికి పోయి రైతుల బాధలు విన్నావా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారు వడ్లు కొనరు, యూరియా అడిగితే యాప్ అంటారు. ఢిల్లీకి ఉత్తరాలు రాశాం అని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆనాడు కేసీఆర్ ఢిల్లీకి ఉత్తరాలు రాసి చేతులు దులుపుకోలేదు, చివరి గింజ వరకు కొని రైతులకు అండగా నిలిచారని కొనియాడారు. వడ్లను రైస్ మిల్లులు తీసుకోవడం లేదు... కొనుగోలు కేంద్రాల్లో తరుగు పెడుతున్నారు... బీ-గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ. 700 రైతులు నష్టపోతున్నారన్నారు. బస్తాకు కిలో తరుగు, అటు రైస్ మిల్లుల్లో కటింగ్స్.. ఇలా రెండు రకాలుగా రైతులను దోచుకుంటున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండిచెయ్యి చూపారని అన్నారు. ఒకవైపు బోనస్ ఎగ్గొట్టారు, మరోవైపు బీ-గ్రేడ్, తరుగు పేరుతో రైతులను నిలువునా దగా చేస్తున్నారు. చిన్నకోడూరులో సన్ ఫ్లవర్ కొనడం ఆపి 40 రోజులైంది. కుప్పల కింద చెదలు పట్టి పంట పాడవుతోంది. మద్దతు ధర రూ. 7,720 కాగా, ప్రైవేట్ వ్యాపారులు రూ. 5,000 కు అడుగుతున్నారు. బయట అమ్ముకుంటే రైతు ఎకరాకు రూ.27,000 నష్టపోతున్నాడు. మీ రైతుబంధు లేక, మద్దతు ధర రాక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏసీ రూముల్లో కూర్చుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూపర్ గా కొంటున్నాం అని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని... అంత సూపర్ గా కొంటే రైతులు ఎందుకు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు? వడ్ల కుప్పల మీద గుండె ఆగి ఎందుకు చనిపోతున్నారు? కల్లాల కాడికి వస్తే మీ బండారం బయటపడుతుందని అన్నారు. సిద్దిపేట మార్కెట్ యార్డ్ కు గత నాలుగు రోజులుగా తాళం వేశారని... లోపల నిల్వలు పేరుకుపోయాయి, లారీలు లేవని వడ్లు, మక్కలు లోపలికి రానివ్వడం లేదని... నాలుగు రోజులుగా లారీలు పెట్టలేని చేతగాని ప్రభుత్వం మీదన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక రైతు పంట అమ్ముకోవాలంటే.. తేమ చూడ్డానికి వారం, సంచుల కోసం వారం, కాంటాకు వారం, లారీలకు వారం, మిల్లులో దించుకోడానికి వారం.. ఇలా కల్లాల దగ్గరే నెల రోజులు పడిగాపులు కాయాలా? ఇంటి దగ్గర బర్రెలు, ఎడ్లు, వ్యవసాయం ఎవరు చూసుకోవాలి? ఆఖరికి అలిసిపోయిన రైతు మీరు పెట్టిన తరుగుకు ఒప్పుకుని అప్పుల పాలవుతున్నాడన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ నది మీద, ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదు. పొద్దున లేస్తే క్యాబినెట్ సబ్ కమిటీ మూసీ సుందరీకరణ కోసం మీటింగ్ లు పెడుతుంది తప్ప.. ఆరుగాలం కష్టపడ్డ రైతుల కొనుగోళ్ల మీద ఒక్క మీటింగ్ కూడా ఎందుకు పెట్టరని నిలదీశారు. మాటలతో డైలాగులు కొట్టే రేవంత్ రెడ్డి.. నువ్వు డూప్లికేట్ రైతు బిడ్డవని... నువ్వు నిజంగా రైతు బిడ్డవైతే రైతులను ఎరువుల కోసం ఇలా లైన్లలో నిలబెట్టవని అన్నారు. నువ్వు పోలీస్ కానిస్టేబుల్ బిడ్డవి కాబట్టే ఇలా రైతులపై అక్రమ కేసులు, దొంగ కేసులు పెడుతూ వేధిస్తున్నావని ఆరోపించారు. రాష్ట్ర చరిత్రలో మున్నెన్నడూ లేని విధంగా యూరియా అమ్మకాలపై బ్యాన్ పెట్టిన ఏకైక చెత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. మిర్చి, కూరగాయలు, ఆయిల్ పామ్, చెరుకు, ఆకుకూరలు పండించే రైతులు యూరియా కావాలంటే ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయంపై ఉన్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని... యూరియాపై ఉన్న బ్యాన్ ను ఎత్తివేసి రైతులకు అందుబాటులో ఉంచాలని... వడ్లతో పాటు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలి

-యాక్షన్ ప్లాన్ ఊసే లేదు...ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ రిలీజ్ చెయ్యాలి.

- అంబేద్కర్ అభయ హస్తంను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు.

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్.

దుబ్బాక, మే09 (తెలంగాణ పత్రిక):

2025 26 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ లో ఉపాధి ఆర్దిక మద్దతు పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డిలో స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ఎస్సీ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం విడుదల చేసే యాక్షన్ ప్లాన్ ను నిలిపివేయడంతో లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందక నిరుద్యోగులు, ఉపాధి లేక అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ దళితులకు ప్రత్యేక పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఎన్నికల హామీలను విస్మరించారని ఆరోపించారు.



ఎట్టకేలకు గత సంవత్సరం బడ్జెట్ నుండి ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులను ఆహ్వానించగా లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారని శంకర్ తెలిపారు. కనుక అర్హులైన ప్రతి ఎస్సీ లబ్ధిదారుడికి స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేసి అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో దళిత నాయకులు అల్లిబెల్లి కుమార్ శ్రీనివాస్, కిరణ్ నీలం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి, మే 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండల కేంద్రానికి చెందిన మంగలి గణేష్ కుమారుడు మంగలి శివ అనే యువకుడు మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబం నివాసం లేక తీవ్రంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న మాందాపూర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యం ,చింతకుంట రంజిత్ రెడ్డి సహకారంతో 5 వేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి శనివారం రోజున అందించారు ఈ కార్యక్రమంలో చింతకుంట రాజిరెడ్డి, వార్డ్ సభ్యులు ఆసిఫ్, రమేష్, కమలేష్, పర్శారాములు తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు వదిలి మైదానానికి రావాలి








-క్రీడల్లో గెలుపు ఓటములు సహజం.
-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అభినందనీయం.
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

పెద్దపల్లి, ప్రతినిధి 9 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారం రోజున ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా కాసేపు ఇరుజట్టులు ఆడిన క్రీడను వీక్షించి ఆటలో గెలుపొందిన సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామ జట్టుకు మొదటి బహుమతి కింద రూ. 50 వేల నగదు బహుమతి ట్రోఫీలను ప్రదానం చేశారు. అనంతరం ఫైనల్ క్రికెట్ పోటీల్లో ఓటమి చెందిన పెద్దపల్లి పట్టణం 9 వ వార్డు జట్టుకు రన్నర్ అప్ క్రింద రూ. 25 వేల నగదు బహుమతి ట్రోఫీలను యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అందించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ క్రికెట్ పోటీలలో తమ గొప్ప క్రీడా కళలను కనబరిచిన ఉత్తమ క్రీడాకారులకు పలు ట్రోఫీలను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ. యువత మత్తును వదిలి మైదానానికి రావాలనే సదుద్దేశంతో యూత్ కాంగ్రెస్ నాయకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారు పొంగిపోకుండా ఓటమి చెందిన వారి కుంగిపోకుండా ఉండాలని సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత 25 రోజుల నుండి యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడని తాను క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపుతారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యకులు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కారు, టీవీఎస్ చాంప్ డీ



-హెల్మెట్ లను ధరించండి - మీ ప్రాణాలను కాపాడుతుంది
-పోలీసులు హెల్మెట్ అతని ప్రాణాలు కాపాడింది!
-ప్రజల ప్రాణాలే ముఖ్యమంటున్న గూడూరు పోలీసులు

గూడూరు మండల ప్రతినిధి మే 09. (తెలంగాణ పత్రిక

మహబూబాబాద్ జిల్లా,ప్రయాణికుల ప్రాణాలకు రక్షణగా హెల్మెట్లను వాడాలని పిలుపును యిచ్చిన ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు అగుణంగా ప్రజల ప్రాణాలకు వారధిగా నిలుస్తున్నారు గూడూరు పోలీసులు. ఇంటి నుండి బయలుదేరే ముందు మీరు గమ్యం చేరుకునేంత వరకు హెల్మెట్ లను వాడి ఇంటి దగ్గర మీకోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకునే, ఇంటి యజమానులు ప్రాణాలే ముఖ్యమనీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని, గూడూరు మండలంలోని ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని గూడూరు పోలీసులు వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. అందుకు నిదర్శనమే నేడు జరిగిన మచ్చర్ల జాతీయ రహదారిపైకారు, టీవీఎస్ ఛాంపియన్ ఢీకొట్టడంతో, హెల్మెట్ ధరించిన పొదిల వెంకటయ్య టు వీలర్ వాహనదారుడు ప్రాణలతో బయటపడ్డాడని,



హెల్మెట్లను అందించిన గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డిని ఆ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు వాడే విధంగా, గ్రామ సర్పంచ్ కార్యదర్శులు అవగాహన కల్పించాలని పోలీసు కోరుతున్నారు. యాక్సిడెంట్ కు గురి అయిన పొదిల వెంకటయ్యను మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# కుక్కడం గ్రామంలో శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట





-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

నల్గొండ//మాడుగులపల్లి//మే 9:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామములో నిర్వహించిన శ్రీ.అభయ ప్రసన్నాంజనేయ స్వామీ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొం దిస్తాయని తెలిపారు. శ్రీ అభయ ప్రసన్నాంజనేయస్వామీ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, పాలుట్ల బాబయ్య, ఉర ప్రసన్న రాబర్ట్, అల్లుబెల్లి గోవింద్ రెడ్డి, గుదే శర్మ,సోములు, సైదా నాయక్, గోవిందు, కఱ్ఱ శ్రీనివాస్ రెడ్డి, మహేష్, శ్రీను, రామస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులను సంరక్షించుకోవాలి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 09

చెరువులను సంరక్షించుకోవాలని నీటిపారుదల ఏ.ఈ వాసుదేవ్ అన్నారు. శనివారం మండలంలోని అంబాజీపేట పెద్ద చెరువు రైతులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా నీటి సంరక్షణ పై అవగాహన కల్పించారు.వర్షాలు కురిసే వరకు చెరువులు కుంటల్లో పూడికతీత చేపట్టాలని అన్నారు. కట్టపై ముళ్లపదలు తొలగించాలని రైతులకు సాగునీటి పై అవగాహన కల్పించారు. కూడుక పోయిన చెరువుల్లో మట్టి పూడిక తీత చేపట్టాలన్నారు.సాగునీటి వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్, సర్పంచులు సబిత రవి గౌడ్,సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్, సాన సత్యనారాయణ,



చెన్నగౌని కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కారులో గ్యాస్ నింపుతుండగా ట్యాంకర్ పేలి రెండు కార్లు దగ్ధం



కామారెడ్డి, మే 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కారులో గ్యాస్ నింపుతుండగా ట్యాంకర్ పేలి ఆ కారుతో పాటు మరో రెండు కార్లు దగ్ధమైన ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో సీఎన్జీ గ్యాస్ నింపుతున్నారు. ఈ క్రమంలో కారు ట్యాంకర్ పేలడంతో దట్టమైన పొగలు వ్యాపించి కారు దగ్ధమైంది. దాంతో పాటు గ్యాస్ నింపుతున్న కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ఓ బైక్ దగ్ధమయ్యాయి. కార్లు దగ్ధమయ్యే సమయంలో భారీగా శబ్దాలు రావడంతో జనాలు పరుగులు తీశారు. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే గొంతుకలను అణిచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం : ఏనుగు మనోహర్ రెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కనపల్లి కరుణాకర్‌ను బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. ఇటీవల జైలు నుంచి విడుదలై వచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణిచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేసే ఉద్యమకారులను గౌరవించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుందని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమకారులకు ఎల్లప్పుడూ ప్రజల మద్దతు ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, బోయిన్‌పల్లి మాజీ మండల అధ్యక్షులు మేడుదల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, స్తంభంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి రవీందర్ రెడ్డి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోకి సాగునీరు వచ్చేందుకు రైతులు మరమత్తులు చేపట్టాలి

-మండల ఏఈ శ్రీకాంత్



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక):

దేశానికి రైతు వెన్నుముకన్న మాదిరిగా గ్రామాలకు చెరువులే జీవనాధారంఅని మండల ఇరిగేషన్ శ్రీకాంత్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ధర్మారం గ్రామ కొత్త చెరువు వద్దరైతులకు సాగునీటి పై అవగాహన కల్పించారు. అనంతరంఏఈ ఏపీవో రాజు మాట్లాడుతూ, కూడుక పోయిన చెరువుల్లో మట్టి పూడిక తీతలు చేపట్టి మట్టిని పొలాల్లో వేసుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని చెప్పారు ముఖ్యంగా చెరువుల పై భాగంలో నీరు చెరువులోకి వచ్చేందుకు ఉన్న అడ్డంకులను తొలగించుకుంటే త్వరగా చెరువులు నిండుతాయి అన్నారు. పాల్గొన్న ఆయా గ్రామాల రైతులు తమతమ వ్యవసాయ భూములకు నీటి నిలువలుసక్రమంగా వచ్చేందుకు చేపట్టాల్సిన పనుల మరమ్మతులను అధికారులకు పంచాయతీ కార్యాలయ తీర్మానాలతో అందజేశారు సాగునీటి వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలోఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యాదమ్మ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి రైతులు నరసింహారెడ్డి అంజరెడ్డి విట్టల్ గౌడ్ సిద్దయ్య సత్యనారాయణ గౌడ్ వెంకట్ గౌడ్ నరసింహారెడ్డి లుపాల్గొన్నారు.

## నేడు సికింద్రాబాద్ లో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**-జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజు**



కామారెడ్డి, మే 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటానికి తెలంగాణ విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోదీ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జన ఆగ్రహ సభ నిర్వహించనున్నట్టు, ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నుండి అన్ని మండలాలు, గ్రామాల నుండి భారీగా బీజేపీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కొత్తగూడ సమీపంలో ప్రమాదం

**-అదుపుతప్పి కారు బోల్తా!**

కొత్తగూడ మండల ప్రతినిధి మే 09. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా,కొత్తగూడ మండల కేంద్రం సమీపంలో శనివారం మధ్యాహ్నం ఒక కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. మండలంలోని తాటివారి వేంపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కారులో నర్సంపేట ఆసుపత్రికి బయలుదేరారు. కొత్తగూడ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఒక టాటా ఏస్ వాహనాన్ని తప్పించబోయి, డ్రైవర్ అదుపు తప్పడంతో కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో కారులో ఐదుగురు ప్రయాణిస్తుండగా, అదృష్టవశాత్తూ అందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి కారులో ఉన్న వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

### ఓదెల మల్లన్నను దర్శించుకున్న నూతన సిఐ రంజిత్ రావు

ఓదెల/ తెలంగాణ పత్రిక 09





ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నూతన సీఐ పొన్నమనేని రంజిత్ రావు సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా వచ్చిన పున్నమనేని రంజిత్ రావు శనివారం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన నూతన సిఐ కి ఆలయ ఈవో ఆలయానికి సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి శాలువులతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు సిఐ వెంట పోత్కపల్లి. ఎస్సై దీకొండ రమేష్ కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు

## కాన్స్టెన్సీ పరిధిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

కామారెడ్డి ,మే9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాలకు నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ప్రకటిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి టౌన్ అజ్మీత్, కామారెడ్డి రూరల్ హనుమండ్ల రాజకుమార్, భిక్కనూరు మండలం శ్రీరాం వెంకటేష్, రాజంపేట మండలం టి ప్రభాకర్ గౌడ్, బిబిపేట మండలం ఎం మహేష్, దోమకొండ మండలం పిన్నం నాగేంద్ర వర్మ, పాల్వంచ మండలం సమరసింహారెడ్డి, మాచారెడ్డి మండలం రాజారెడ్డి లో నూతన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియామకం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన నాయకులను కొత్తవారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో 4 నెలల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో 3510 మందికి కోర్టు శిక్షలు విధించింది

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, మే 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో జనవరి 1 నుండి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3510 మందికి కోర్టులు శిక్షలు విధించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శనివారం తెలిపారు వీరిపై మొత్తం 42 లక్షల భారీ జరిమానాలు విధించగా సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకొని 508 మందికి జైలు శిక్షలు ఖరారు అయ్యా యని ఆయన వివరించారు మద్యం సేవించి వాహనం నడపడంపై పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారు అందరికీ తెలిసిపోతోంది. ప్రశాంతంగా ఇళ్లకు చేరుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని పోలీసులు పదేపదే చెబుతున్నా మందుబాబులు రోడ్డెక్కడం మానడం లేదు. ఫలితంగా పోలీసులకు చిక్కి జరిమానాలు చెల్లించడమో, జైలు శిక్ష అనుభవించడమో చేస్తున్నారు. ఈ ఏడాది గడిచిన నాలుగు నెలల్లోనే డ్రంకన్ డ్రైవ్ ద్వారా 3,510 మంది పోలీసులకు పట్టుబడగా రూ.42లక్షల జరిమానా విధించడంతో పాటు 508 మంది జైలు పాలయ్యారు. శనివారం ఎస్పీ రాజేష్ చంద్ర ఈ గణాంకాలను వెల్లడించారు.

**-మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారిపై ఉక్కుపాదం ఎస్పీ మాట్లాడుతూ**

కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీస్శాఖ ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయని ఎస్పీ తెలిపారు. వీరిపై మొత్తం రూ.42.01 లక్షల భారీ జరిమానా విధించగా సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకుని 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయన్నారు. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడపడంపై పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షల తీవ్రతను



పరిశీలిస్తే 499 మందికి ఒక రోజు నుంచి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందికి వారం నుంచి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారన్నారు. ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైందని పేర్కొన్నారు.

## లోన్ ఇప్పిస్తామని 37 గుంటల భూమి పేరు మార్పిడి చేసిన బ్రోకర్

**-లబోదిబోమ్మంటున్న బాధితులు**

కామారెడ్డి, మే 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి బిక్కనూర్ తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన సంఘటన చాలా ఆలస్యంగా వెలులోకి వచ్చింది. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన చెవుల శ్యామయ్య చెందిన సర్వేనెంబర్ 711/1లో 14 గుంటల భూమి, 713/1లో 23 గుంటల భూమి మొత్తం 37 గుంటల భూమిని13/6/2022 సంవత్సరంలో లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేరుపైన మార్చుకోవడం జరిగిందని, అదే రోజు మళ్లీ వెంటనే కర్నే కరుణాకర్ సిరిసిల్ల గ్రామం, రాజన్న సిరిసిల్ల జిల్లా చెందిన వ్యక్తి పైన రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని చెవుల శ్యామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రిజిస్ట్రేషన్ చేయడానికి ముఖ్య కారణం భిక్కనూరు మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన బోడకుంటి శ్రీధర్, కూరపాటి బాలకిషన్ అని ఆవేదన వ్యక్తం చేశారు. చెవుల శామయ్య కుమారుడు రవీందర్ మాట్లాడుతూ మా అన్నదమ్ములకు మా చెల్లికి అమ్మకు ఏమి చెప్పకుండా మా నాన్నకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తానని చెప్పి బిక్కనూర్ తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు, ఇట్టి



విషయం తెలిసిన వెంటనే రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ ను అడుగుతే 2024 సంవత్సరంలో మీ పేరు పైన చేసిస్తానని పదిమంది సమక్షంలో బాండ్ పేపర్ వ్రాసి ఇవ్వడం జరిగిందని, మళ్లీ డేట్ అయిపోయిన తర్వాత మళ్లీ అడుగుతే పదిమంది సమక్షంలో మరొక పేపరు రాసించాడని, మళ్లీ అడుగుతే ఈ నెల 6 తేదీన తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని చెప్పాడని, ఆ డేట్ కూడా అయిపోయిందని ఇప్పటివరకు మా పేరు పైన రిజిస్ట్రేషన్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తాను ఒక్క పత్రిక విలేకరును అని మీరు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోండి అంటున్నాడని మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఇప్పటికైనా జిల్లా అధికారులు బిక్కనూర్ తహసిల్దార్ మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ప్రజలకు సేవ చేసేందుకు ఉచితంగా తాగునీటి కేంద్రం ఏర్పాటు





**-ప్రముఖ వైద్యుడు శ్రీనివాస్**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక):

ప్రజల కోసమే తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వెల్దుర్తి వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ తెలిపారు శనివారం తన ఆసుపత్రి ముందు ప్రజలకు వేసవి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణులు ప్రారంభించారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు తన తండ్రి కీర్తిశేషులు వైద్యులు నరసింహులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల వైద్య సేవలు అందించాలని ఆయన సేవలను గుర్తించేందుకు నర్సింలు ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను చేయునట్లు తెలిపారు అందులో మొదటిగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానని నిరంతరంగా ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. తాను తనభార్య నగరంలో వైద్య వృత్తిలో ఉన్నందున వెల్దుర్తిలో తన నాన్న నడిపిన నర్సింగ్ హోమ్ ను తిరిగి పునః ప్రారంభించి నిరుపేదలకు ఉచిత వైద్యం ఉచిత వైద్యం అందిస్తానని అన్నారు కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ వ్యాపారవేత్త



రవీందర్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ... నా మొదటి ప్రపంచం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

అమ్మ...ఈ రెండక్షరాల వెనుక ఎన్నో త్యాగాలు పూడ్చబడి ఉన్నాయి ఎన్నో కన్నీళ్లు దాగి ఉన్నాయి ఐనా... అమ్మ ప్రేమ మాత్రం మారదు..!మాట రాని సమయాన మనని అర్థం చేసుకొని ఆకలి దుప్పులు తీర్చిన దేవత అందుకే...కాలం మారినా, మనుషులు మారినా, అమ్మ ప్రేమ మాత్రం మారదు..!తన ప్రాణాన్ని రెండు ముక్కలు చేసి ఒక ముక్కను ప్రపంచానికి పరిచయం చేసిన హృదయ మూర్తి ..!మన కోసం తన యవ్వనాన్ని వంటింట్లో కాల్చేసిన యోధురాలు ..!మన నవ్వు కోసం మన భవిష్యత్తు కోసం తన బాధలు మౌనంగా గొంతులోనే దాచేసిన త్యాగమూర్తి గూడ పద్మ ..!ఎన్ని శత్రు తుఫాన్లు వచ్చినా మన మీద ఒక్క ధూళి కూడా పడనివ్వని మహాతల్లి అమ్మ..!అమ్మ గురించి కవిత రాయాలంటే సముద్రంలో నీళ్లు సరిపోవు నాకు ఎందుకంటే...సముద్రానికి తీరం ఉంటుంది కాని అమ్మ ప్రేమకు అంతం లేదు కాబట్టి..! ఆకాశంలో నక్షత్రాలు సైతం అమ్మ ముందు తల వంచవలసిందే ఎందుకంటే... తన ప్రాణం నెమ్మదిగా కరిగిపోతున్నా మన జీవితాలు వెలుగుగా ఉండాలని కోరుకునే కొవ్వొత్తి కాబట్టి..! అమ్మ ఒడిలో పడుకున్న క్షణం అమ్మ చేతి ముద్ద తిన్న మధుర జ్ఞాపకం గుర్తుంచుకో..!మన కన్నీళ్లను తుడిచి నేను ఉన్నాను అని చెప్పిన అమ్మగుండెను హత్తుకోని పడుకోని ఉన్న





రోజులు గుర్తుంచుకో..!అమ్మ కోసం ఒక రోజు కాదు, ప్రతి రోజు ప్రత్యేకమే అమ్మకు మాతృ దినోత్సవ (మే 10) శుభాకాంక్షలు.. గూడ సద్విక్ 6 తరగతి.

# నాలుగు కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

# నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**కామారెడ్డి, మే 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు నాలుగు అంశాలపై శనివారందృశ్య శ్రవణ సమావేశం నిర్వహించినారు. దీనిలో ముఖ్యంగా అగ్రి స్టాక్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, జనాభా గణన, ధాన్యం కొనుగోలు మరియు విద్యా వారోత్సవాల నిర్వహణ మీద మీద వారు ఆదేశించడం జరిగింది. దీనిపై వీసీలో 4 కీలక అంశాలపై జిల్లా పురోగతి వివరించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**-వీసీలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ,**

సెన్సెస్ 2027 - స్వీయ జనగణన:జిల్లాలో ఇప్పటివరకు 9,631 మంది స్వీయ గణన పూర్తి చేశారు. మే 11 నుండి జూన్ 9, 2026 వరకు 30 రోజుల పాటు గృహ గణన నిర్వహిస్తాం. ప్రతి గృహాన్ని లెక్కించేందుకు 1,954 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తారు.

**-విద్యా వారోత్సవాలు:**

మే 11 నుండి ప్రారంభమయ్యే విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలి. సోమవారం ఎల్.బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశానికి జిల్లా నుండి 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏఎంసీ సభ్యులను బస్సుల ద్వారా హైదరాబాద్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించాము.

**-అగ్రి స్టాక్ - రైతుల రిజిస్ట్రీ:**

ప్రతి రైతు అగ్రి స్టాక్‌లో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలి. నమోదైన రైతులకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇస్తాం. దీనివల్ల ప్రభుత్వ పథకాలు నేరుగా, సులభంగా అందుతాయి అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2,11,434 మంది రైతులు నమోదు చేసుకున్నారని, ఇంకా 1,01,505 మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

**-రబీ 2025-26 వరి కొనుగోళ్లు:**

ప్రస్తుత తేదీ వరకు జిల్లాలో 2,06,977 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. అందులో 1,64,747 మె.ట.లకు ట్యాబ్ ఎంట్రీలు 80% పూర్తయ్యాయి. 1,51,330 మె.ట.లకు ట్రక్ చిట్లు 92%, 1,44,893 మె.ట.లకు మిల్లర్ అంగీకారాలు 96% పూర్తయ్యాయి. రైతులకు ఎమ్మెస్ కింద 1,44,039 మె.ట.లకు రూ.344.11 కోట్లు చెల్లించాం.పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ చిట్ రూపందించడం , మిల్లర్ అంగీకారాలను ప్రాధాన్యతతో పూర్తి చేసి రైతులకు మద్దతు ధర చెల్లింపులు త్వరితగతిన జరిపించాలి అన్ని విభాగాల అధికారులు, తహసీల్దార్లు, సివిల్ సప్లైస్, బాధ్యులకు సూచించారు. వర్షాల నేపథ్యంలో అన్ని పి పి సికేంద్రాల్లో తార్పాలిన్లు అందుబాటులో ఉంచి, తూకం వేసిన సంచులు, ధాన్య నిల్వలను వర్షం నుంచి రక్షించాలని, రైతులు కూడా ధాన్యం కుప్పలను తార్పాలిన్లతో కప్పుకోవాలని, ఉరుములు-మెరుపుల సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ వి విక్టర్ , డీఆర్డీఓ, డీసీఓ, వ్యవసాయ, విద్యా, సివిల్ సప్లైస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తు కోసం 9 కొత్త గనులు






**-రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ముమ్మర ప్రయత్నాలు**
**-ఈ ఏడాది 3, వచ్చే ఏడాది మరో 2 కొత్త గనుల ప్రారంభానికి చర్యలు**
**-రాష్ట్ర ఇంధన అవసరాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొనసాగింపునకు నిర్ణయం**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 9**

సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కొత్త గనుల ఏర్పాటుకు ముమ్మర సన్నాహాలు చేస్తోంది. బొగ్గు నిల్వలు అయిపోగా మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీ చేయడానికి, అక్కడ పనిచేసే కార్మికులకు ఉపాధిని కొనసాగించడానికి, పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడానికి కొత్త గనులను ప్రారంభించాలని, దీనికి సంబంధించిన సన్నాహాలు, అనుమతుల ప్రక్రియలు వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించింది. దీనిపై సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి సింగరేణి ప్రాంతంలో 9 ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించి, కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది.ఈ ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రివర్యులు ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ఇప్పటికే రెండుసార్లు దేశ రాజధానికి వెళ్లి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొత్తగనులకు అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్ర ఇంధన అవసరాల రీత్యా కొత్త గనుల ఆవశ్యకత ఉందని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు చొరవతో ఇప్పటికే 3 గనులకు అనుమతులు రాగా. వీటిలో ఒడిశా లోని నైనీ బ్లాకును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు.



దాదాపు దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ముఖ్యంగా భట్టి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క మల్లు చొరవతో గత ఏడాది కార్యరూపం దాల్చింది. అలాగే కొత్తగూడెంలో వీకే కోల్ మైన్ కూడా దాదాపు అన్ని అనుమతులను పూర్తి చేసుకుని బొగ్గు ఉత్పత్తికి సిద్ధమైంది. కొత్త ప్రాజెక్టులతో 20 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి 2027-28 నాటికి సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా. ఏడాదికి 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుంది. అయితే కొత్తగా ప్రారంభించనున్న ఐదు ప్రాజెక్టుల వల్ల ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణి సంస్థ రూపొందించిన 9 కొత్త ప్రాజెక్టుల ద్వారా సింగరేణి సంస్థ మరో 20 సంవత్సరాలకు పైగా ఉత్పత్తి తగ్గకుండా రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే అవకాశం ఏర్పడుతుంది. సింగరేణి ప్రాంతంలో ఇప్పటికే బొగ్గు తవ్వకాలు పూర్తి చేసుకొని మూతబడిన భూగర్భ గనుల లోతుల్లో ఇంకా మిగిలి ఉన్న బొగ్గు ఖనిజాన్ని వెలికి తీయడానికి ఈ ప్రాజెక్టులను చేపట్టారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్న ఓపెన్ కాస్ట్ గనులకు కొనసాగింపుగా కూడా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి సంస్థ రూపకల్పన చేసిన కొత్త ప్రాజెక్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి కొత్తగూడెం ఏరియాలో బొగ్గు తవ్వకాలు పూర్తిచేసిన భూగర్భ గనుల నుండి 190 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు గల వీకే కోల్ మైన్ ప్రధానమైనదిగా పేర్కొనవచ్చు. ఈ గనికి సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని అనుమతులు రాగా ఓవర్ బర్డెన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది, త్వరలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నారు. మిగిలిన గనులు, వాటి నుండి తీయదగిన బొగ్గు నిల్వల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జేకే ఓపెన్ కాస్ట్ గని (ఇల్లందు ఏరియా) -19.68 మిలియన్ టన్నులు. రామగుండం ఓసీ-1 విస్తరణ ప్రాజెక్టు (రామగుండం-3 ఏరియా) - 181.60 మిలియన్ టన్నులు.గోలేటి ఓపెన్ కాస్ట్ (బెల్లంపల్లి ఏరియా) -38.98 మిలియన్ టన్నులు.ఎం.వి.కె ఓపెన్ కాస్ట్-30.34 మిలియన్ టన్నులు.మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్ టెన్షన్ (మణుగూరు ఏరియా) -40.45 మిలియన్ టన్నులు.ఆర్.కె.పి ఓసీపీ ఫేజ్-2 (మందమర్రి ఏరియా)- 34.42 మిలియన్ టన్నులు.పీకే కోల్ మైన్, కొండాపూర్ (మణుగూరు ఏరియా) -62 మిలియన్ టన్నులు. నూతన గనులపై సీఎండీ ప్రత్యేక సమీక్ష రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణిలో కొత్త గనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా ఆయా శాఖ అధికారులతో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఏడాది 3 గనుల నుంచి ఉత్పత్తి సాధించాలని, దీని కోసం ఇంకా మిగిలి ఉన్న అనుమతులను వెంటనే పొందేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, అడ్వైజరు (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, కొత్తగూడెం నుంచి జీఎం (పీపీ) జి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత



**పెద్దపల్లి, ప్రతినిధి 9 ( తెలంగాణ పత్రిక )**

ఓ వాహనం లో మూగ జీవులను అక్రమంగా పరిమితికి మించి తరలిస్తుండగా కంటైనర్ వాహనాన్ని శనివారం సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సైలు చంద్ర కుమార్, అశోక్ రెడ్డి లు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న ఎద్దులను గుర్తించడం జరిగిందని తెలిపారు,కంటైనర్ లో 30 ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. ఈ కంటైనర్ లో ఎద్దులను కాగజ్ నగర్ నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నారని తెలిపారు. డ్రైవర్, క్లీనర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 9**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు .వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఊషన్నపల్లి పాఠశాల పిల్లల ప్రభంజనం'

-అత్యంత ప్రతిభ కనబరిచిన తోట ఆరూహి
-పరీక్ష రాసిన 5గురు విజయం సాధించిన వైనం

పెద్దపల్లి, ప్రతినిధి మే 9.( తెలంగాణ పత్రిక )






తెలంగాణ ఆదర్శ పాఠశాలల సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలో ఫలితాల్లో ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అయిదో తరగతి చదువుతున్న అయిదుగురు పిల్లలు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాయగా, అయిదుగురు కూడా అత్యంత ప్రతిభ కనరబరచి విజయం సాధించారు. తోట ఆరూహి 67 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 1121 ర్యాంక్, మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి, విద్యార్థినిలు తోట ఆరూహి, ముస్కు రిత్విక్, ఆకారపు హరినాథ్ రెడ్డి, తోట ఆరాధ్య, పొన్నాల శ్రీనిధిలు అత్యంత ప్రతిభ కనపరిచి విజయం సాధించారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల చిన్నారులు ఆదర్శ విజయం సాధించడం పట్ల ఎంఈఓ సిరిమల్ల మహేష్, ఎంపీడివో రామ్మోహన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచ్ మేడి అశోక్, వార్డు సభ్యులు ఆవుల సునీత, ముస్కె కుమార స్వామి, కూస లత, ముస్కు అంజయ్య, చంచల వనిత, ముస్కు స్రవంతి, పాఠశాల ఛైర్ పర్సన్ పెండ్లి స్వరూప, సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, బండారి సరిత, అధికారులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు, పలువురు హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు.

-ఊషన్నపల్లి పాఠశాలకు వరుసగా 2 సార్లు చాంపిన్ స్కూల్ అవార్డు

పాఠశాల పిల్లలకు వివిధ పాఠ్యాంశాలను చక్కగా బోధించడం, అవగాహన పరుచడంతో పాటు వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. పిల్లల్లో నిర్దేశిత విద్యా ప్రమాణాలను గణనీయంగా పెంచడం వల్ల ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల వరుసగా రెండు సార్లు 'జిల్లా ఛాంపియన్ స్కూల్'(బెస్ట్ స్కూల్)అవార్డు గెలుచుకుంది. పాఠశాల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రయోజనం కోసం ప్రాథమిక స్థాయి నుంచి నవోదయ, సైనిక్ స్కూల్, గురుకుల, స్పోర్ట్స్ స్కూల్, ఆదర్శ పాఠశాలల పరీక్షల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. పిల్లలు ఇంగ్లిష్ లో మాట్లాడేందుకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను నిర్వహిస్తున్నాం. వారికి చక్కని చేతి రాతను నేర్పిస్తున్నాం. వెనుక బడిన పిల్లల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, పాఠశాల పిల్లల్ని అన్ని అంశాల్లో అద్భుతంగా తీర్చి దిద్దుతున్నాం. ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి ఇద్దరు, 4వ తరగతి నుంచి ముగ్గురు పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. పాఠశాలలో చదువుతున్న 59 మంది పిల్లలు అందరూ డిస్టింక్షన్, ఫస్ట్ క్లాస్ లో పాసయ్యారని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. ఊషన్నపల్లి పాఠశాల నుంచి ఇద్దరు బాలికలు రాష్ట్ర స్థాయి నీతి పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరచారు. గతంలో పెంతల అభిజ్ఞ రాష్ట్రస్థాయిలో 7 అంశాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైంది. వీరందరినీ ఈర్ల సమ్మయ్య,

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనగననణలో కులగణన చేర్చాలి


-బీసీ సమస్యలు పరిష్కరించకుండా బీసీలను నమ్మించి మోసం చేస్తున్న కేంద్రశీ
-నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు.


కామారెడ్డి ,మే 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ గత 11 ఏళ్ల పాలనలో బిజెపి బీసీలకు వరగబెట్టింది ఏమీ లేదని,ముచ్చటగా మూడోసారి ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ బీసీలకు చేసిన మేలు ఏమీ లేదని,పైగా దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని చెప్పి, తీరా ఇప్పుడు కులగనన చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు.జాతీయ జన గణనలో సమగ్ర కుల గణన చేపడుతామని ఏప్రిల్ ఒకటి 2025వ తేదీన ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఏమైంది అని అన్నారు. ఏప్రిల్ ఒకటి 2026వ రోజు నుండి దేశవ్యాప్తంగా చేపడుతున్న మొదటి దశ కుటుంబాల లెక్కింపులో ఓబీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించడం లేదు అన్నారు? మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోట ఎందుకు కల్పించడం లేదు ? తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ఏకగ్రీవ ఆమోదంతో చేసిన చట్టాన్ని గత సంవత్సరం కాలంగా ఆమోదించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు ? దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎందుకు ఎత్తివేయడం లేదు ? మీ 11 సంవత్సరాల పరిపాలనలో దేశంలోని 80 కోట్ల మంది బీసీల సంక్షేమానికి ఎందుకు ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం లేదు ? 54 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్ లో జనాభాలో 60 శాతం ఉన్న ఓబీసీల సంక్షేమానికి రెండు వేల 400 కోట్ల నిధులు కేటాయిస్తే బీసీలు అభివృద్ధి చెందడానికి ఎన్ని వేల సంవత్సరాలు పడుతుంది దేశంలో ఎస్సీ, ఎస్టీ లకు జనాభా దామాషా రిజర్వేషన్ ఉన్నది, చివరికి అగ్రవర్ణాలకు కూడా 10% ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో రిజర్వేషన్లు కల్పించిన మీరు ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదు ? పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదు ?మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా గత 11 సంవత్సరాలుగా ఎందుకు తొక్కి పెడుతున్నరు. ఈ ప్రశ్నలకు ప్రధాని నరేంద్ర మోడీ జవాబు చెప్పిన తర్వాతనే తెలంగాణలో అడుగు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, విక్రమ్,రాహుల్, లక్ష్మణ్,రాము, బాలరాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి





-ఈనెల 11 నుంచి 17 వరకు విద్యాశాఖ వారోత్సవాలు
-ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ అంశాలపై సమీక్ష నిర్వహించిన సిఎస్ రామకృష్ణారావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 09 ( తెలంగాణ పత్రిక )



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణిత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిసిడి ఓ కవిత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి



-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
-అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 09, తెలంగాణ పత్రిక



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీ ఎస్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహిం చాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీఐఈఓ శరత్, సీపీఓ శ్రీనివాస చారి, డీఏఓ అఫ్జల్ బేగం, డీటీఓ లక్ష్మణ్, డీసీఓ రామకృష్ణ, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, సహాయ లేబర్ అధికారి నజీర్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143